లా కోర్సుల పరీక్షా రీవాల్యూయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్బీ తదితర కోర్సుల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాల కోసం ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 3: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్బీ కోర్సుల నాలుగు, ఆరు, ఎనిమిదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 24లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 30 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

బోడుప్పల్: అనాథ వృద్ధులకు అన్నదానం చేసే అవకాశం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని స ర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్నగౌడ్ అన్నారు. కొన్ని సంవత్సరాలుగా బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్ చేతుల మీదుగా ప్రారంభించిన అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిరంతరాయంగా జరగడం సంతృప్తినిచ్చిందన్నారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

- రూ. 9.50 లక్షలతో జిమ్ సెంటర్ ప్రారంభం
- అధికారులు సమస్యలు లేకుండా చూడాలి

బేగంపేట్, జూలై 3: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం రాంగోపాల్‌పేట్ చుట్టల బస్తీ కమ్యూనిటీ హాల్‌లో రూ. 9.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం పక్కనే వ్యాయామశాలను సందర్శించి పరిశీలించారు.

- వ్యాయామశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
- ఎంతో చరిత్ర కలిగిన వ్యాయామశాల మరింత అభివృద్ధి కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.
- అదే విధంగా టాయిలెట్స్ అదనపు గది నిర్మాణం చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి మేరకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.
- గ్రౌండ్ ఫ్లోర్‌లో మొక్కలు నాటడం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.
- సీవరేజ్ సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్య పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతిపాదనలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర,డీసీ సమ్మయ్య,ఈఈ సుదర్శన్, జలమండలి జీఎం వినోద్‌కుమార్, శానిటేషన్ డీఈ శ్రీనివాస్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిశోర్‌కుమార్, ఆంజనేయులు, విజయ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి

సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అందించే సేవా కార్యక్రమాలు ఎనలేనివని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రసంశించారు. దక్కన్‌మానవ సేవా సమితి ప్రతినిధులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. దక్కన్ మానవ సేవా సమితి నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్న గ్యాన్ మోటే ధర్మవీర్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. సేవా సమితి నిర్వహించే కార్యక్రమాలకు తనవంతు సాయం ఎల్లప్పుడు ఉంటుందని తలసాని తెలిపారు. బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకుందని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సారి తన సోదరుడు శంకర్‌యాదవ్ మృతి కారణంగా బోనాల ఉత్సవాలకు తాను దూరంగా ఉంటున్నట్టు తెలిపారు. ఈ నెల 21న నిర్వహించే అమ్మవారి బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన దక్కన్ మానవ సేవా సమితి అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అడ్డగుట్ట, జూలై 3 : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం వైద్యులు సాయిశంకర్ అన్నారు. బుధవారం ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కలుషిత నీటిని సేవించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటిని వేడిచేసి తాగాలని ఆయన సూచించారు. ఒకవేళ విరేచనాలు జరిగితే ఓఆర్ఎస్, నీటిని ఎక్కువగా తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వల్లన వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నామని, ఎలాంటి సమస్యలున్నా దగ్గర్లోని ఆసుపత్రికి వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దోమ తెరలను వినియోగించాలని ఆయన సూచించారు.

అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా..

అమీర్‌పేట్‌లోని శ్రీ లక్ష్మీదుర్గ సోనబాయమ్మ అమ్మవారి 29వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవంలో భాగంగా ఉదయం 10 గంటలకు ఆలయ ఆవరణలో జరిగిన 'లక్ష్మీ కుటీర' హోమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు కూతురు నర్సింహ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొలుసుల సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. – అమీర్‌పేట్

సమస్యల పరిష్కారం కోసం నిధులు కేటాయించండి

ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ కొంతం దీపిక

ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

మారేడ్‌పల్లి, జూలై 3: మోండా డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని రెజిమెంటల్‌బజార్, మారేడ్‌పల్లి, అంబేద్కర్‌నగర్, మారేడ్‌పల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే..వాటికి అవసరం అయ్యే నిధులను కేటాయించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా మారేడ్‌పల్లి డబుల్ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు వెంటనే అందించాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...ప్రజా స మస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. మారేడ్‌పల్లి డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన లబ్ధిదారులందరికీ అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చిన్న వీరయ్య, హరిప్రసాద్, ప్రవీణ్, జితేందర్, నరేందర్, సురేష్, ప్రశాంత్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో సమస్యలు లేకుండా చూడాలి

బేగంపేట్ బ్రాహ్మణవాడిలో స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న మర్రి శశిధర్‌రెడ్డి

బేగంపేట్, జూలై 3: బేగంపేట్ డివిజన్‌లోని బ్రాహ్మణవాడిలో మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. అక్కడి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జలమండలి అధికారులు ఆ ప్రాంతానికి మంజూరు చేసిన డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించారు. అక్కడ తవ్వి రోడ్లపై పడేసిన వ్యర్థాలను త్వరగా తీసివేయాలని అధికారులను కోరారు. అలాగే రోడ్డు నిర్మాణం కోసం తవ్వి చాలా కాలంగా రోడ్డు వేయడం లేదని స్థానికులు తెలిపారు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులకు ఫోన్ చేయడంతో వారు ఘటనా స్థలానికి చేరుకోని త్వరలోనే రోడ్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నేత మర్రి పురురావరెడ్డి,స్థానిక బీజేపీ నాయకులు నెమలి ఆనంద్ జలమండలి జీఎం వినోద్‌కుమార్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, జీహెచ్ఎంసీ డీసీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ హేమలతకు ఎమ్మెల్యే పరామర్శ

బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత తల్లి అనసూయ బుధవారం ఉదయం కన్నుమూశారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బండమైసమ్మ నగర్‌లోని వారి నివాసానికి వెళ్ళి, అనసూయ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ హేమలత, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, వెంకటేశన్ రాజు, ప్రేమ్‌కుమార్, అబ్బాస్, రుక్ముద్దీన్, జ్ఞాని తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. – బన్సీలాల్‌పేట్, జూలై 3

ఆహ్వానం: కంటోన్మెంట్ మూడో వార్డు అన్నానగర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగే శ్రీ రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమ వేడుకలకు హాజరుకావాలని బుధవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. – మారేడ్‌పల్లి, జూలై 3:

ఎమ్మెల్యే శ్రీ గణేశ్‌కు అభినందనలు

కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా విజయం సాధించి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన శ్రీగణేశ్‌ను బుధవారం తెలంగాణ అడ్వకేట్స్ జేఏసీ నాయకులు కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ అడ్వకెట్స్ జేఏసీ అధ్యక్షుడు ఎ.బి.వేద్ ప్రకాశ్ యాదవ్, కన్వీనర్ బి.కృష్ణ, హైకోర్టు న్యాయవాదులు వినోద్‌కుమార్, జి.శ్రీకాంత్ యాదవ్, రాజేశ్, సిద్ధూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు. – బన్సీలాల్‌పేట్, జూలై 3

పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలి

మల్కాజిగిరి, జూలై 3: పారిశుధ్య నిర్వహణ సజావుగా జరగాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. బుధవారం బాలసరస్వతి నగర్ కాలనీలో బస్తీ ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు.

కరుణాకర్‌కు ఓయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 3: ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ విభాగంలో దొగ్గల కరుణాకర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ సులోచన పర్యవేక్షణలో 'గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్‌టీ) ఇన్ ఇండియా – ఎ కేస్ స్టడీ ఆఫ్ జీహెచ్ఎంసీ ఏరియా ఇన్ తెలంగాణ స్టేట్'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి కరుణాకర్ సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

నిందితుడు అరెస్ట్

బొల్లారం,జూలై 3:బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 27న న్యూ బోయిన్‌పల్లిలోని పుల్లారెడ్డి ఇంటి సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ మందు బాబు విధుల్లో ఉన్న పోలీస్ అధికారిని తోసి, బలవంతంగా బ్రీత్ ఎనలైజర్ పరికరాన్ని లాక్కొని పారిపోయిన ఘటన తెలిసిందే.రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు శ్రావణ్(27)ను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.బ్రీత్ ఎన్‌లైజర్ పరికరంతో పాటు కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వాహనాల తనిఖీలు

కాచిగూడ : కాచిగూడ పీఎస్ పరిధిలోని లింగంపల్లి ఎక్స్‌రోడ్, కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతంలో మంగళవారం రాత్రి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనల తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల గుర్తింపు కార్డులు, వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు చూపించకపోవడంతో 12 ద్విచక్రవాహనాలను పీఎస్‌కు తరలించారు.

అడ్డంగా ఉన్న జనరేటర్‌లను తొలగించాలి

బేగంపేట్, జూలై 3: రాంగోపాల్‌పట్ డివిజన్‌లోని నల్లగుట్టలో జూలమ్మ దేవాలయం సమీపంలో బస్తీ రోడ్లపై కొందరు స్థానికులు జనరేటర్‌లను పెట్టి నడపడానికి వీలు లేకుండా చేస్తున్నారు. ఆ బస్తీలో రోడ్లన్నీ ఇరుకుగానే ఉంటాయి. దీనికి తోడు జనరేటర్‌లను నెలల తరబడి పెట్టి అక్కడ మరింత ఇబ్బందులను సృష్టిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే ఈ బస్తీలో సుమారు మోకాలి లోతు నీరు నిలుస్తుంది, దీనికి పక్కనే పెద్ద నల్లగుట్ట నాలా ప్రవహిస్తుంటుంది. వర్షం కురిసిన సమయంలో రోడ్లపై నీరు అధికంగా నిలుస్తుండటం మరో పక్క జనరేటర్‌లు ఉండటంతో నడవడానికి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అక్కడి స్థానికులు అవేధన వ్యక్తం చేస్తున్నారు.

నల్లగుట్ట జూలమ్మ దేవాలయం ప్రాంతంలో బస్తీ రోడ్లలో పెట్టిన జనరేటర్లు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

నీర్ ఇంటర్యాక్టివ్ సొల్యూషన్స్ సీఈవో జై శంకర్

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 3: విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నీర్ ఇంటర్యాక్టివ్ సొల్యూషన్స్ సీఈవో జై శంకర్ సూచించారు. అలా అయితేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎవరైనా రాణించగలుగుతారన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఆంధ్రమహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్, సెంటర్ ఫర్ జియోస్పేషియల్ డిజిటల్ ట్విన్స్ (సీజీడీటీ) సంయుక్తంగా 'ప్రజెంటేషన్స్ అండ్ కేస్ స్టడీ ఆన్ జియో స్పేషియల్ డేటా టెక్నాలజీ' అనే అంశంపై ఒక రోజు సదస్సును బుధవారం నిర్వహించారు. కళాశాలలోని ఆడిటోరియంలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా జైశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు. ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్టుల ద్వారా వారికి ప్రావీణ్యత లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అనంతరం ఐఐటీ, గీతం యూనివర్సిటీల విద్యార్థులు నీటి వనరులలో కాలుష్యం, అడవులలో అగ్నిప్రమాదాల గుర్తింపు, పశువుల అంటువ్యాధులు, రుతుచక్రం తదితర అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డి. చక్రపాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కరుణాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రమీల, సీజీడీటీ కోఆర్డినేటర్లు శారద, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న నీర్ ఇంటర్యాక్టివ్ సొల్యూషన్స్ సీఈవో జైశంకర్

చెక్కు అందజేత: సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుడు అనిల్ కుటుంబ సభ్యులకు బుధవారం నాంపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎంబీఎఫ్ సస్పెండ్ అమౌంట్ చెక్కును రూ.11,69,868 ఎస్సీఆర్ ఎంయూ ప్రధాన కార్యదర్శి శంకర్ రావు,సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామిలు అందజేశారు. – సికింద్రాబాద్

విద్యార్థులకు రొబోటిక్స్‌పై అవగాహన

విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న హెడ్ మాస్టర్ కోటేశ్వర్ రావు

బన్సీలాల్‌పేట్, జూలై 3 : న్యూబోయిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం 'రొబోటిక్స్ ఇన్ అకాడమిక్స్' అనే అంశంపై ఎనిమిది, తొమ్మిదో తరగతి విద్యార్థులకు శిక్షణా శిబిరం నిర్వహించారు. రొబోటిక్స్, ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్సీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొనగా, 13 మంది విజేతలుగా నిలిచారు.

వారికి పాఠశాల హెడ్ మాస్టర్ టి.కోటేశ్వర రావు ప్రశంసాపత్రాలను అందజేసి, అభినందించారు. సైన్స్ టీచర్ పరిమల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లోని ఎస్పీజీ తమిళ్ చర్చిలో..

మారేడ్‌పల్లి, జూలై 3: సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజార్‌లోని ఎస్పీజీ తమిళ్ చర్చిలో క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం భారత క్రైస్తవ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ క్రైస్తవ సంఘాలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కన్వీనర్ డాక్టర్ శామ్యూల్ ఎడ్వర్డ్ మద్దెల, సీనియర్ నాయకులు గొల్లపల్లి దయానంద్, గ్లోబర్ గ్లోరి ఎస్ ఫౌండర్ డాక్టర్ గ్లోరీ ఆనంద, మట్టా థామస్ ఎడిసన్ తదితరులు మాట్లాడారు.

క్రీస్తు శకం 52వ సంవత్సరంలో యేసు క్రీస్తు శిష్యుల్లో ఒకరైన తోమా భారతదేశానికి వచ్చి యేసు క్రీస్తు సువార్తను, సేవా పరిచర్యను ప్రారంభించారని గుర్తు చేశారు. 72వ సంవత్సరంలో ఆయన యేసుక్రీస్తు కోసం హత సాక్షిగా మరణించారని, ఆయన మరణ దినమైన జూలై 3న భారత క్రైస్తవ దినంగా ఆచరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, నాగళ్ల పోచయ్య, ఇశ్రాయేలు, బిషప్ ముల్కల భాస్కర్, జేరుసలేం మత్తయ్య, సువర్ణరాజ్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

మారేడ్‌పల్లి, జూలై 3: వృద్ధుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్–చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య గుర్తు తెలియని వృద్ధుడు పట్టాలు దాడుతుండగా రైలు ఢీ కొట్టింది. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి సంబంధికులు ఎవరైనా ఉంటే సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక

కమిటీ సభ్యులను అభినందిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 3: బౌద్ధనగర్ డివిజన్‌లోని పార్సిగుట్ట న్యూ అశోక్‌నగర్ అర్బన్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కమిటీ నూతన సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆలూరి అశోక్, జాయింట్ సెక్రెటరీలుగా కొంపల్లి సత్యనారాయణ రాజు, చెన్న శ్రీనివాస్, ఆర్గనైజర్‌గా పేడూరి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా డప్పు మల్లి కార్జున్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

గర్భిణులకు కిట్ల పంపిణీ

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నాసాయి చంద్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా గర్భిణులకు ప్రోటీన్ కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ హాజరై కార్యక్రమం ప్రారంభించారు.